# శ్రీమద్భగవద్గీత :7 వ అధ్యాయం

# విజ్ఞానయోగం



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225

WWW.SRICHALAPATHIRAO.COM

## పూజ్య గురుదేవులు



జ్ఞానప్రపూర్ణ

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)**

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట

Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# ఓం శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః

# శ్రీమద్భగవద్గీత

# అథ సప్తమోధ్యాయః

# విజ్ఞానయోగః

**శ్లో||** మయ్యాసక్త మనాః పార్థ! యోగం యుంజన్మదాశ్రయః|
అసంశయం సమగ్రం మాం యథాజ్ఞాస్యసి తచ్ఛృణు|| (1)

**తా||** అర్జునా! నాయందు మనస్సును లగ్నం చేసి, యోగాన్ని అభ్యసిస్తూ, నన్ను ఆశ్రయించి, సంశయాలు లేకుండా, సంపూర్ణంగా నన్ను ఏ ప్రకారంగా తెలుసుకోగలవో అది విను.

**శ్లో||** జ్ఞానంతేఽహం సవిజ్ఞానం ఇదం వక్ష్యామ్య శేషతః|
యత్ జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్య మవ శిష్యతే|| (2)

**తా||** దేనిని తెలుసుకుంటే తిరిగి తెలుసుకోవలసినది మరొకటి ఉండదో అట్టి ఈ విజ్ఞానంతో కూడిన జ్ఞానాన్ని నేను నీకు అశేషంగా చెబుతాను.

**శ్లో||** మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్య తతి సిద్ధయే|
యతతా మపిసిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః || (3)

**తా||** వేలాదిమంది మనుజులలో సిద్ధికోసం ప్రయత్నించేవారు ఎక్కడో ఒక్కరుంటారు. అలా ప్రయత్నించి సిద్ధులైన వారిలో ఏ ఒక్కరో నన్ను యదార్థంగా తెలుసుకుంటారు.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

శ్లో|| భూమిరాపో నలో వాయుః ఖం మనోబుద్ధి రేవచ|

అహంకార ఇతీయం మే భిన్నాప్రకృతి రష్టధా|| (4)

**తా||** భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం మరియు మనస్సు, బుద్ధి, అహంకారం అని ఇలా నా ప్రకృతి ఎనిమిది విభాగాలుగా విభజింపబడి ఉంది.

శ్లో|| అపరేయ మితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరాం|

జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతేజగత్|| (5)

**తా||** ఈ అపరాప్రకృతి అల్పమైనది. దీనికన్నా, వేరై జీవుడిగా మారింది. నా పరమమైన ప్రకృతి అని తెలుసుకో. దానివల్లనే ఈ జగత్తు ధరింపబడుతున్నది.

శ్లో|| ఏతద్యోనీని భూతాని సర్వాణీ త్యుపధారయ|

అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా|| (6)

**తా||** ఇది అన్ని ప్రాణులకు గర్భం అని తెలుసుకో. ఈ యావత్తు జగత్తుకు నేనే పుట్టుకను, అలాగే ప్రళయాన్ని కూడా.

శ్లో|| మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ!|

మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణి గణాఇవ|| (7)

**తా||** ధనంజయా! నాకన్నా ఎక్కువైనదీ, వేరైనదీ కొంచెం కూడా ఏదీలేదు. ఇది యావత్తు మణులలో దారంలాగా నాలో గ్రుచ్చబడింది.

శ్లో|| రసోఽహమప్సు కౌంతేయ! ప్రభాస్మి శశి సూర్యయోః|

ప్రణవస్సర్వ వేదేషు శబ్దఃఖే పౌరుషం నృషు|| (8)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా||** కౌంతేయా! నీటిలో రుచిని నేను. సూర్యచంద్రులలోని కాంతిని నేను. అన్ని వేదాలలోని ప్రణవాన్ని, ఆకాశంలో శబ్దాన్ని, నరులలో పౌరుషాన్ని నేను.

**శ్లో||** పుణ్యోగంధః పృధివ్యాంచ తేజశ్చాస్మి విభావసౌ|
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు|| **(9)**

**తా||** భూమిలోని సువాసనను నేను. అగ్నిలోని ప్రకాశాన్ని, సమస్త భూతాల లోని ప్రాణాన్ని. తపస్సు చేసే వారిలో తపస్సును.

**శ్లో||** బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్ధ సనాతనం|
బుద్ధిర్బుద్ధి మతామస్మి తేజస్తే జస్వినామహం|| **(10)**

**తా||** పార్థా! సమస్త జీవుల యొక్క సనాతమైన బీజాన్ని నేను. బుద్ధిమంతుల లోని తెలివిని నేను. తేజస్సు కలిగిన వారిలోని తేజస్సును నేను.

**శ్లో||** బలం బలవతాం చాహం కామరాగ వివర్జితం|
ధర్మావిరుద్ధో భూతేషు కామోస్మి భరతర్షభ|| **(11)**

**తా||** భరతశ్రేష్టా! బలవంతులలో కామరాగాలు తీసేసిన బలాన్ని నేను. జీవుళ్ళలోని 'ధర్మానికి విరుద్ధం గాని కామాన్ని' నేను.

**శ్లో||** యేచైవ సాత్త్వికా భావాః రాజస్తామసాశ్చయే|
మత్త ఏవేతి తాన్విద్ధి నత్వహం తేషు తే మయి|| **(12)**

**తా||** ఇంకా ఏవేవి సాత్విక, రాజసిక, తామసిక భావాలున్నాయో అవన్నీ నా వల్లనే వస్తాయని తెలుసుకో. అయితే నేను వాటిలో లేను. అవి నాలో వున్నాయి.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**శ్లో||** త్రిభిర్గుణ మయైర్భావైః ఏభిస్సర్వ మిదం జగత్|

మోహితం నాభి జానాతి మామేభ్యః పరమవ్యయం|| (13)

**తా||** ఈ చెప్పబడిన మూడు రకాల గుణాలతో నిండిన భావాల చేత ఈ సమస్త ప్రపంచం భ్రాంతిలో పడిపోతున్నది. అందుకే వీటన్నింటికన్నా శ్రేష్టం, నాశరహితం అయిన నన్ను తెలుసుకో లేకపోతున్నది.

**శ్లో||** దైవీ హ్యేషాగుణమయీ మమ మాయా దురత్యయా|

మామేవ యే ప్రపద్యంతే మాయామే తాం తరం తితే|| (14)

**తా||** దివ్యమైన, గుణమయమైన నాయీ మాయ దాటశక్యం కానిది, ఐతే ఎవరు నన్నే సేవిస్తారో వారు మాత్రం ఈ మాయను దాటగలరు.

**శ్లో||** నమాందుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః|

మాయయాஉపహృత జ్ఞానాః ఆసురం భావమాశ్రితాః|| (15)

**తా||** దుష్టకార్యాలు చేసేవారు, మూఢులు, నరాధములు, మాయ చేత జ్ఞానం నశించినవారు, అసురభావాన్ని ఆశ్రయించినవారు నన్ను సేవించరు.

**శ్లో||** చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతి నోஉర్జున|

ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ!|| (16)

**తా||** భరత శ్రేష్ఠా! ఆర్తుడూ, జిజ్ఞాసువు, అర్థార్థీ, జ్ఞానీ అనే నాలుగు రకాల పుణ్యాత్ములు నన్ను భజిస్తారు.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**శ్లో||** తేషాం జ్ఞానీ నిత్యయుక్తః ఏకభక్తిర్విశిష్యతే|

ప్రియోహి జ్ఞానినోఽత్యర్థం అహంసచమమప్రియః|| (17)

**తా||** వారిలో నిత్యము నాతో కలిసి ఉండే, నా ఒక్కనియందే భక్తిగల జ్ఞాని శ్రేష్ఠుడు. అట్టి జ్ఞానికి నేను ఎక్కువ ప్రియుణ్ణి. అతడు నాకు ప్రియుడు.

**శ్లో||** ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మేవతం|

ఆస్థితస్సహ యుక్తాత్మా మామేవానుత్తమాం గతిం|| (18)

**తా||** వీరంతా ఉదారులే. అయితే జ్ఞాని మాత్రం నా స్వరూపమేనని నా అభిప్రాయం. ఎందుకంటే అతడు సర్వోత్తమమైన ప్రాప్తి స్థానంగా నన్నే భావించి, నాయందే మనసు నిల్పి నన్ను ఆశ్రయించినవాడౌతున్నాడు.

**శ్లో||** బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే|

వాసుదేవస్సర్వమితి స మహాత్మా సు దుర్లభః|| (19)

**తా||** అనేక జన్మల అనంతరం జ్ఞాని సర్వమూ వాసుదేవుడే అని నన్ను కొలుస్తాడు. అలాంటి మహాత్ముడు చాలా అరుదుగా వుంటాడు.

**శ్లో||** కామై స్తైర్హృత జ్ఞానాః ప్రపద్యంతేఽన్య దేవతాః|

తంతం నియమ మాస్థాయ ప్రకృత్యా నియతా స్స్వయా|| (20)

**తా||** వారి వారి కోరికల వల్ల జ్ఞానం హరించుకుపోగా, తమ ప్రకృతి ప్రేరణ వల్ల ఆయా నియమాలను పాటిస్తూ ఇతర దేవతలను ఆరాధిస్తుంటారు.

**శ్లో||** యోయోయాంయాం తనుం భక్తః, శ్రద్ధయాఽర్చితు మిచ్ఛతి|

తస్య తస్యా చలాం శ్రద్ధాం, తామేవ విదధా మ్యహం|| (21)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా||** ఏఏ భక్తులు ఏఏ రూపాన్ని శ్రద్ధతో ఆరాధించాలనుకుంటారో ఆయా భక్తునికి అందులోనే చలించని శ్రద్ధను నేను కలిగిస్తాను.

**శ్లో||** సతయా శ్రద్ధ యా యుక్తః, తస్యారాధన మీహతే|
లభతేచ తతః కామాన్, మయ్యైవ విహితాన్ హితాన్|| **(22)**

**తా||** అతడు అట్టి శ్రద్ధతో కూడిన వాడై ఆయా దేవతారూపాన్ని ఆరాధించసాగితే దానివల్ల ఆయా కోరికలను నా నుండే తీర్చుకుంటాడు.

**శ్లో||** అంతవత్తు ఫలం తేషాం, తద్భవత్యల్ప మేధసాం|
దేవాన్ దేవయజోయాంతి, మద్భక్తా యాంతి మామపి|| **(23)**

**తా||** అల్పబుద్ధి గలవారికి వచ్చే ఆ ఫలితం అంతంతో కూడుకున్నదే. దేవతలనారాధించేవారు దేవతలను చేరుకుంటారు. నన్ను ఆరాధించేవారు నన్ను కూడా చేరుకుంటారు.

**శ్లో||** అవ్యక్తం వ్యక్తి మాపన్నం, మన్యంతే మామ బుద్ధయః|
పరంభావ మజానంతః, మమావ్యయమనుత్తమం|| **(24)**

**తా||** అవ్యక్తమైన నన్ను శరీరాన్ని ధరించిన వానిగా తెలివి తక్కువ వాళ్ళు భావిస్తారు. ప్రకృతి కన్నా విలక్షణమైనట్టి అవ్యయమైన, సర్వశ్రేష్టమైన నా స్వభావం వారికి తెలియదు.

**శ్లో||** నాహం ప్రకాశ స్సర్వస్య, యోగమాయా సమావృతః|
మూఢోఽయం నాభి జానాతి, లోకోమామజ మవ్యయం|| **(25)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా||** యోగ మాయచేత ఆవరించబడి యున్న నేను అంతటా ప్రకాశించను. అందుకే పుట్టుక నాశనం లేని నన్ను ఈ మూఢలోకం తెలుసుకోలేకపోతున్నది.

**శ్లో||** వేదాహం సమతీతాని, వర్తమానాని చార్జున!|
భవిష్యాణి చ భూతాని, మాంతువేదన కశ్చన|| (26)

**తా||** అర్జునా! గతించిపోయిన జీవుళ్ళను, ఇప్పుడున్న జీవుళ్ళను, భవిష్యత్తులో పుట్టబోయే జీవుళ్ళను నేను తెలుసుకోగలను. నన్ను మాత్రం ఎవ్వరూ తెలుసుకోలేరు.

**శ్లో||** ఇచ్ఛాద్వేష సముత్థేన ద్వంద్వమోహేన భారత!|
సర్వభూతాని సమ్మోహం సర్గేయాంతి పరంతప!|| (27)

**తా||** పరులను తపింపజేసే అర్జునా! ఇచ్ఛాద్వేషాల నుండి పుట్టిన ద్వంద్వమోహాల వల్ల సమస్త ప్రాణులు పుట్టుకతోనే భ్రాంతి (అజ్ఞానం) తో వస్తున్నాయి.

**శ్లో||** యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణాం|
తే ద్వంద్వ మోహనిర్ముక్తాః భజంతే మాం దృఢవ్రతాః|| (28)

**తా||** పుణ్యకర్మలు చేయటం వల్ల ఏ జనుల యొక్క పాపం తొలగిపోతుందో వారు ద్వంద్వ మోహాల నుండి పూర్తిగా విముక్తులై నన్ను చెదరని దీక్షతో భజిస్తారు.


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**శ్లో|| జరామరణ మోక్షాయ మామాశ్రిత్య యతంతి యే|**

**తే బ్రహ్మ తద్విదుఃకృత్స్నం అధ్యాత్మం కర్మచాఖిలం|| (29)**

**తా|| ఎవరైతే జరామరణముల నుండి విడుదల పొందాలని నన్ను ఆశ్రయించి సాధన చేస్తారో వారు ఆ బ్రహ్మను, యావత్తు ఆధ్యాత్మాన్ని సమస్త కర్మను తెలుసుకుంటారు.**

**శ్లో|| సాధిభూతాది దైవం మాం, సాధి యజ్ఞం చ యే విదుః|**

**ప్రయాణకాలేఽపిచమాం, తే విదుర్యుక్త చేతసః|| (30)**

**తా|| అధి భూతం, అధి దైవం, అధి యజ్ఞంతో కూడిన నన్ను ఎవరు తెలుసుకుంటారో వారి మనస్సు స్వాధీనంలో వుండి ప్రయాణకాలంలో కూడా నన్ను గుర్తుంచుకోగలుగుతారు.**

**గద్యం :- ఓం తత్సత్ ఇతి శ్రీమద్ భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే విజ్ఞానయోగో నామ సప్తమోధ్యాయః**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**Audio CD, Video DVD, Book, Pen Drive, External Hard Disk రూపములలో క్రింద వివరించిన గ్రంధములు (సంపూర్ణ వ్యాఖ్య సహితంగా) మావద్ద అందుబాటులో గలవు**

**I. మహాభారతం : ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం.... శాంతిపర్వం; జీవనసత్యాలు; ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది; కర్ణుడు; ప్రశ్నలు – సమాధానములు ; మహాభారతంలోని రామాయణం;**

**II. ఆధ్యాత్మిక గ్రంధములు : కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, శ్రీ శంకరాద్వైత వ్యాసమాల, ప్రశ్నలు - సమాధానములు;**

**III. ప్రకరణ గ్రంధములు : తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం**

**IV. శ్రీమద్భగవద్గీత : 1-18 అధ్యాయములు**

**V. ఉపనిషత్తులు :- ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మి, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక**

**VI.భక్తి: శ్రీమద్భాగవతం,శ్రీనారదభక్తిసూత్రములు,శ్రీకృష్ణఅష్టోత్తరశతనామావళి**

**VII. బ్రహ్మసూత్రములు : శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**VIII. గురువు :** శ్రీ గురుగీత, గురువు యొక్క అవసరము, ఆషాడ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం

**IX. సాధనలు :** పరమార్ధ సాధనలు, సమాధి అభ్యాసం

**X. ఇతర గ్రంధములు :** మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్ధ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సో2హం భావన ద్వారా ముక్తి

**XI. మరెన్నో ఇతర గ్రంధములు**

**Please Contact :**

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 9538858115**